05ATP15_05ATP15.qxd 15-02-2025 PM 11:10 Page 1



## ప్రతి మండలంలో రెండు పిహెచ్‌సి సెంటర్లను ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి


మంత్రి సత్యకుమార్‌యాదవ్‌కు వినతిపత్రం అందచేస్తున్న శ్రీనివాసులరెడ్డి

పుట్లూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ప్రతి మండలంలో రెండు పిహెచ్‌సి (ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్)లను ఏర్పాటు చేయాలని కోరుతూ భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసులరెడ్డి శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మండలానికి ఒక పిహెచ్‌సి సెంటర్ వుందని అయితే పెరుగుతున్న జనాభాను దృష్టిలో వుంచుకుని ప్రతి మండలంలో రెండు పిహెచ్‌సి సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు పిహెచ్‌సిలో ఆపరేషన్ థియేటర్ అందుబాటులో వుండేలా చూడాలని ఆయన మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు మానవాతి వెంకటయ్య, పుట్లూరు మండల అధ్యక్షులు గురిజారి సుబ్బరాయుడు, బుక్కరాయసముద్రం మండల అధ్యక్షులు చంద్రమోహన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సోమశేఖర్‌నాయుడు, బ్రహ్మయ్యచారి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వెంకటనరసింహ

పుట్లూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

సైబర్ నేరాల పట్లనప్రజలు అప్రమత్తంగా వుండాలని ఎస్ఐ వెంకటనరసింహ పేర్కొన్నారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు మండలంలోని కడవకల్లు గ్రామంలో డిజిటల్ వాహనం ద్వారా ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ డిజిటల్ అరెస్ట్, ఫేక్‌లోన్ యాప్స్, ఏపికె ఫైల్ లింక్స్, షేర్‌మార్కెట్ మోసాలు, కొరియర్ ఫ్రాడ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, గుర్తుతెలియని వ్యక్తుల ద్వారా వచ్చే వీడియోకాల్స్, ఆర్థిక నేరాలు, తదితర వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాజశేఖర్, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుస్టేషన్ ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం


పోలీసుస్టేషన్ ఆవరణలో శుభ్రం చేస్తున్న దృశ్యం

పుట్లూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

పుట్లూరు పోలీసుస్టేషన్ ఆవరణలో శనివారం ఎస్ఐ వెంకటనరసింహ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ప్రతి నెలా మూడవ శనివారం పరిసరాలు పరిశుభ్రం చేసేందుకు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. జిల్లా ఎస్పి జగదీష్ ఆదేశాల మేరకు స్థానిక పోలీసుస్టేషన్ ఆవరణలో ఎస్ఐ ఆధ్వర్యంలో చెత్తను చీపురు పట్టి శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 4వ వార్డులో అర్జీల కార్యక్రమం


కార్యక్రమంల్లో సిపిఐ నాయకులు రంగయ్య

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ శనివారం పట్టణంలోని 4వవార్డులో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అర్జీల కార్యక్రమాన్ని నిర్వహించారు. చేతివృత్తిదారుల సంఘం నియోజకవర్గం కార్యదర్శి చాలవేముల సూరి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఇళ్లు లేని నిరుపేదలకు పట్టణాల్లో రెండు సెంట్ల ఇళ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు రమణ, శ్రీనా, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ

యాడికి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త


స్వామివారికి మొక్కులు చెల్లిస్తున్న దృశ్యం

మండలంలోని వచ్చారువేకలవల్లి గ్రామ సమీపంలోని చిన్నపేట గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీఆంజనేయస్వామి ఆలయాన్ని శనివారం అర్చకులు, గ్రామ భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుల మంత్రోచ్ఛారణ, ఆలయ ధ్వజస్తంభప్రతిష్ఠ, విగ్రహప్రతిష్ఠ, కుంకుమార్చన, అభిషేకాలు, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హాజరైన వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని ఆండ్రనాంచారమ్మ కళ్యాణమండపంలో శనివారం జరిగిన వివాహ వేడుకకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## పలు వివాహాలకు హాజరైన జె.సి ప్రభాకర్‌రెడ్డి


వధూవరులను ఆశీర్వదిస్తున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో శనివారం జరిగిన పలు వివాహ వేడుకలకు మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. జె.సి వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వున్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన

పెద్దవడుగూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



ఆటో ద్వారా అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సైబర్ నేరాలపై మండలంలోని పెద్దవడుగూరు, చిన్న వడుగూరు, దిమ్మగుడి గ్రామాల్లో మైకు ద్వారా శనివారం ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పి జగదీష్, తాడిపత్రి ఏఎస్పి రోహిత్‌కుమార్ చౌదరి ఆదేశాల మేరకు సైబర్ సురక్ష అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా ఆటోకు సైబర్ సురక్ష బ్యానర్లు కట్టి మైకు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని చాలా మంది సైబర్ నేరాలకు గురవుతున్నారన్నారు. కావునా ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వుండాలంటూ ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 27వవార్డులో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని 27వవార్డులో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు కౌన్సిలర్ రేష్మాపర్వీన్ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్, స్వచ్ఛ తాడిపత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీగా వెళుతూ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీలు, ఆర్‌పిలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కందుకూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త


గ్రామంలో పరిసరాలను పరిశుభ్రం చేయిస్తున్న కార్యదర్శి

మండలంలోనే అత్యంత పరిశుభ్ర గ్రామంగా కందుకూరు పంచాయతీని తీర్చి దిద్దాలనే లక్ష్యంలో భాగంగా నెలలో ఒక రోజు స్వచ్ఛత కోసం అంకితం కావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు మేరకు అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామ పంచాయతీ లో స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం కందుకూరు పంచాయతీ లో పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించి పంచాయతీలో సచివాలయ సిబ్బంది కార్మికులతో కలసి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించి అనంతరం కార్మికులతో చెత్త మొత్తం శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని అత్యంత పరిశుభ్రత మండలం గా తీర్చదిద్దాలని సంకల్పంలో భాగంగానే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ ది వాస్ కార్యక్రమాన్ని రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు కందుకూరు పంచాయతీ లో మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వ హించి గ్రామంలోని చెత్త మొత్తం శుభ్రం చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం జరిగిందన్నారు. సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్


పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో శుభ్రం చేస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి జగదీష్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించారు. ఏఆర్ డిఎస్‌పి నీలకంఠేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏఆర్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పరిసరాలను పరశుభ్రం చేశారు. పారలు, గుణపాలు చేతబట్టి పిచ్చిమొక్కలను తొలగించారు. చిన్న చిన్న గుంతలను పూడ్యారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## కృష్ణదేవరాయల జయంతికి తరలిరండి

**రాయలసీమ బలిజ మహా సంఘం అధ్యక్షుడు మున్నా నగర్ శంకరయ్య**

అనంతపురం ఓల్డ్ టౌన్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయల జయంతికి బలిజలు పెద్ద ఎత్తున తరలిరావాలని రాయలసీమ బలిజ మహా సంఘం అధ్యక్షుడు మున్నా నగర్ శంకరయ్య ఒక ప్రకటనలో కోరారు ఆదివారం కృష్ణదేవ రాయ ల జయంతి సందర్భంగా రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని బస్టాండ్ వద్ద ఉన్న బాలాజీ ప్రార్థన మందిరంలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి క్లాక్ టవర్ పిటిసి బ్రిడ్జ్ మీదుగా నడిమి వంక వద్ద ఉన్న కృష్ణదేవరాయ విగ్రహం వద్దకు చేరుకొని పాలాభిషేకం నిర్వహించి గజమాలతో సత్కరిస్తామని తెలిపారు. శ్రీకృష్ణదేవరాయల కీర్తిని చాటే విధంగా నిర్వహించబోయే ఈ కార్యక్రమానికి జిల్లాలోని బలిజలు తరలివచ్చి విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ పంచరత్న


స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేస్తున్న కస్తూర్బా గాంధీ స్కూల్ బాలికలు

నల్లచెరువు ప్రభాతవార్త ఫిబ్రవరి, 15

నల్లచెరువు మండల కేంద్రంలోని కరణం వీధి నందు బుధవారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి కస్తూర్బా గాంధీ బాలికలతో సర్పంచ్ పంచరత్నమ్మ,ఎంపీడీఓ రఘునాథ్ గుప్తా, తహసీల్దార్ రవికుమార్, పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎంపీడీవో రఘునాథ్ గుప్తా మాట్లాడుతూ. జిల్లా ఆదేశాల మేరకు శనివారం. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ సేవ కార్యక్రమం లో భాగంగా నల్లచెరువు మండలం కస్తూరిబా గాంధీ స్కూల్ బాలికల తో స్వచ్ఛ ఆంధ్ర సేవా కార్యక్రమా లతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశామని అదేవిధంగా చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి వర్మీ కంపోస్ట్ విధి విధానాలు గురించి పిల్లలకు తెలియజేసామని, ఈ కార్యక్రమంలో విస్తరణఅధికారి శకుంతల పంచాయతీ సెక్రటరీ నరేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జయమ్మ, మరియు సచివాలయం సిబ్బంది మరియు కేజీబీవీ టీచర్స్ మరియు విద్యార్థినులు మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు

నల్లచెరువు ప్రభాతవార్త: 15 నల్లచెరువు


సేంద్రియ ఎరువుల తయారీ పై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎన్ ఎఫ్ ఏ సిబ్బంది.

మండలం పరిధి లోని బాల్లే పల్లి తాండా గ్రామం లో శ్రీ సత్యసాయి జిల్లా కదిరి డివిజన్ సిటీ అండ్ ఐఏ డిపిఎం లక్ష్మా నాయక్ ఆదేశాల మేరకు యన్, ఎఫ్ ఏ దామోదర రెడ్డి సమక్షంలో రైతు యమ్ బాలకృష్ణ నాయక్ పొలంలోని ,1 ఎకరాలో (పి.ఎం.డి.ఎస్) 6 రకాల ప్రధాన పంటలు, 20 రకాల జీవ వైవిధ్య పంటల విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేసి ఘన జీవామృతంతో పాటు విత్తడం జరిగింది. ప్రిమాన్ డ్రై సోయింగ్ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది దామోదర రెడ్డి ఈ పద్ధతి గురించి తెలియజేస్తూ అనుములు, కంది,సజ్జ, గోరుచిక్కుడు, ఆముదం పై విత్తనాలతో పాటు 20 రకాలు బయోడైవర్సిటీ విత్తనాలను కలిపి ప్రధాన పొలంలో వెయ్యడం వల్ల వేసవిలో భూమి వేడి తాపాన్ని తట్టుకొని ప్రధాన పంట కావాల్సిన పోషకాలని వీటి ద్వారా రావడంతో పాటు అధిక సాంద్రతతో ఉండడం వల్ల కలుపు నివారణ, భూమి గుల్లబారడం, అకాల వర్షాలకు నేల పైపొర కోల్పోకుండా ఉండడం నీటిని వడిసి పట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యన్ ఎఫ్ ఏ దామోదర రెడ్డి, యమ్ టీ హరి కుమార్ యన్ ఎఫ్ ఐ అశోక్, శ్రీరాములు, సర్మమ్ నాయక్, హరినాయక్,గురు ప్రసాద్, వెన్నెల, వసంత, డి యమ్ యమ్ టీ వరలక్ష్మి, అరుణ, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## సోక్ ఫిట్స్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీడీవో


సోక్ ఫిట్స్ కారకంపై పూజా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో రఘునాథ్ గుప్తా. ఏపీ డి రమేష్ బాబు

నల్లచెరువు ప్రభాతవార్త ఫిబ్రవరి: 15

స్వర్ణాంధ్ర స్వచ్ఛంద ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నల్లచెరువు మండల పరిధిలోని ఒరువాయి గ్రామపంచాయతీ లోని మందాలవాండ్లపల్లి నందు శనివారం. ఎంపీడీవో రఘునాథ్ గుప్తా ఆధ్వర్యంలో ఫిట్స్ కార్యక్రమంలో పూజా విధానంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమమును ప్రతి ఇంటిని సందర్శించి అవగాహన కల్పిస్తూ వీధులలో మురికి నీరు రాకుండా ఇంటి దగ్గర ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టే విధంగా గ్రామ ప్రజలు నిర్మించుకోవాలని. ఇళ్లలోని మురికి నీరు వీధుల లోకి రాకుండా వాటిని ఇంకుడు గుంతల్లోకి వెళ్లేటందుకు అమర్చుకోవాలని వర్షపు నీటిని కూడా ఇంకుడు గుంతల్లోకి వెళ్లేటట్లు గాను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద చేపట్టకు ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని. ప్రతి నీటి చుక్క ఒడిసి పట్టాలని వృధా కాకూడదని. భూగర్భ జలాలు నీటిని నింపి భూమి శాంతంగా ఉండి చెట్లు చేమ పచ్చదనంతో మంచి ఆక్సిజన్ ప్రజలకు ఎంతో అవసరమని. ప్రతి గ్రామంలోనూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఓఆర్డి శకుంతల.ఈసీ బాలు. పంచాయతీ కార్యదర్శి. నరేష్. ఏఓ మంజుల, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని దర్శించుకున్న బోనగిరి కుటుంబ సభ్యులు

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



భారతదేశంలోని పుణ్యక్షేత్రమైన అయోధ్య రాముని రాప్తాడు నియోజకవర్గ మాజీ యూత్ కన్వీనర్,అనంత రూరల్ మండలం కట్ట కింద పల్లి గ్రామం వైఎస్ఆర్సిపి నాయకులు, బోనగిరి కుటుంబ సభ్యులైన మహానంద రెడ్డి, వరప్రసాద్ రెడ్డి, అక్క బావలతో కలిసి దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు అందుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అనంతరం కుంభమేళ నదిలో స్నానాలు చేశారు.

అయోధ్య రాముని దర్శించుకుంటున్న బోనగిరి కుటుంబ సభ్యులు.

## ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో మాంటిస్సోరికి పతకాల పంట

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

నగరంలో సంగమేష్ నగర్ లోని మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు ఇంగ్లీష్ ఒలంపి యాడ్ పరీక్షల్లో పతకాల పంట పండించారు. యూనిఫైడ్ కౌన్సిల్ వారు జాతీయ స్థాయిలో దేశవ్యాప్తంగా 80,000 మంది విద్యార్థులకు నిర్వహించిన యూనిఫైడ్ ఇటర్నేషనల్ ఇంగ్లీష్ బలంపియాడ్ (గ్ఐఐవీ) పరీక్షనందు మాంటిస్సోరి విద్యార్థులు స్వర్ణపతకాలు, నగదు బహుమతులు, ప్రశంస పత్రాలు కైవసం చేసుకున్నారని, అంతే కాకుండ "నేషనల్ ఆఛ వర్బ్"గా గుర్తింపు పొందడం మిక్కిలి హర్షణీయమని పాఠశాల కరస్పాండెంట్ .డి. సూర్య నారాయణ రెడ్డి తెలియ జేశారు. . విజేతలను కార్యదర్శి ఈ. మాధవి, ప్రిన్సిపల్ . పద్మాశ్రివతి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అభినందించారు.

విద్యార్థులతో కలిసి విక్టరీ చూపుతున్న కరస్పాండెంట్ సూర్య నారాయణ రెడ్డి




## ప్రజా గ్రీవెన్స్‌లో సమస్యల వెల్లువ

- అర్జీలకు సత్వరం పరిష్కారం చూపాలి
- ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ పల్లె రఘునాథరెడ్డి


ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

ఓబుళదేవరచెరువు, జనవరి 15, ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కారం కోసం పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఐటిఐలో శనివారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌లో ప్రజలు నుంచి సమస్యలు వెల్లువలా వచ్చాయి. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు పల్లె సింధూరరెడ్డి, పుట్టపర్తి రెవెన్యూ డివిజనల్ అధికారి సువర్ణలు పాల్గొన్నారు. ఓడిసి, అమడగూరు, నల్లమాడ మండలాల ప్రజలు పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె, ఆర్డీఓ సువర్ణ ఎదుట ఏకరవు పెట్టారు. ప్రధానంగా భూ సమస్యలు, హౌసింగ్ నిర్మాణాలపై ప్రజలు ఎక్కువగా ఆర్జీలు సమర్పించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ.... ప్రజల సమస్యల పరిష్కారం కోసం మనమంతా జవాబుదారీగా పనిచేద్దాం అన్నారు. ప్రజా గ్రీవెన్స్‌లో వచ్చిన అన్ని అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలన్నారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలోని 195 చెరువులకు నీరు నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే తమ లక్ష్యం అని మరోసారి గుర్తుచేశారు. అనంతరం అమడగూరు, ఓడిసి, నల్లమాడ మండలాల స్టోర్ డీలర్లు, ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుటపర్తి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ పత్తి చంద్రశేఖర్, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, డిఎస్పీ విజయకుమార్, సిఐ నరేంద్రారెడ్డి, ఎస్పై వెంకటనారాయణ, తహశీల్దార్ అనంతాచారి, ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్, కన్వీనర్లు జయచంద్ర, గోపాల్‌రెడ్డి, మైలే శంకర్, జడ్పీటిసి మాజీ సభ్యులు పిట్టా ఓబుళరెడ్డి, ఎంపీటిసి శ్రీనివాసులు, అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్, నాయకులు తుమ్మల మహబూబ్‌బాష, మాజీ కో అప్షన్ నిజాం, పీట్ల సుధాకర్, మాజీ కన్వీనర్ రాజారెడ్డి, డాక్టర్ జాకీర్ అహ్మద్, ఇడగుట్ట ఆంజనేయులు, జౌళి బాబా, లక్ష్మీనారాయణరెడ్డి, వెంకటరంగారెడ్డి, బిజెపి మండల కన్వీనర్ వీరాంజినేయులుతో పాటు పలు శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏపిఎస్‌పిడిసిఎల్ ఏఈగా సదాశివం

ఓబుళదేవరచెరువు, జనవరి 15, ప్రభాతవార్త



ఏపిఎస్‌పిడిసిఎల్ ఓడీచెరువు మండల ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా సదాశివం బాధ్యతలు చేపట్టారు. ఐటిఐలో నిర్వహించిన ప్రజా గ్రవెన్స్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... మండలంలో విద్యుత్ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటానన్నారు. మండలంలో ఎక్కువగా లోవోల్టేజి సమస్య ఉందని రైతులు పండించిన పంటలు ఎండిపోతున్నాయని, తాగునీటి మోటార్లు అక్కడక్కడా కాలిపోతున్నాయని విలేకరుల ఏఈకి తెలుపగా ప్రజా గ్రీవెన్స్‌లో వచ్చిన విద్యుత్ సమస్యలు, లోవోల్టేజి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సత్వర పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తున్ని పరామర్శించిన మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్


నరేష్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, నాయకులు

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

రాప్తాడునియోజకవర్గం,రామగిరి మండలం,కుంటిమద్ది గ్రామానికి చెందిన ఉప్పర నరేష్ కిడ్నీ వ్యాధితో గత కొంతకాలంగా అనంతపురం నగరంలోని స్నేహలత హాస్పిటల్ నందు చికిత్సను పొందుతున్న విషయాన్నీ స్థానిక నాయకులు తెలుపగా శనివారం బాదితుడిని,పరామర్శించి,ధైర్యంగా ఉండాలని వారి కుటుంబానికి భరోసా కల్పించి, నాణ్యమైన వైద్యాన్ని అందించాలని డాక్టర్ కి తెలియజేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్,రాప్తాడు నియోజకవర్గం వైసీపీ నాయకులు పూలకుంట శివారెడ్డి,కుంటిమద్ది రమేష్,తాటిచెర్ల సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి, నసనకోటముత్యాలు,ఆలమూరు ఓబులేసు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సహాయ పడే విధంగా చెత్త సంపద కేంద్రాన్ని అభివృద్ధిలోకి తీసుకువస్తాం

- ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి


చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రంలో వాన పాములు వదులుతున్న దృశ్యం

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామంలోని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రం రైతులకు సహాయపడే విధంగా అందులో ఎరువులు తయారుచేసి తయారుచేసిన ఎరువులను కావలసిన రైతులకు అందరికీ అందజేసే విధంగా చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని అభివృద్ధిలోకి తీసుకువస్తామని గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు, గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ తెలియజేశారు. శనివారం గ్రామంలోని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రంలో వాన పాములను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సేకరించిన చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రంలో నిల్వ ఉంచి నిలువ ఉంచిన చెత్తలో వానపామును వదలడంతో ఆ సప్త మొత్తం వాన పాములు మూడు నెలలలో ఎరువుగా తయారు చేయడం జరుగుతుందని మూడు నెలల తర్వాత ఎరువుగా తయారైన వాటిని గ్రామంలో కావాల్సిన రైతులకు అందజేస్తామన్నారు.

## 17న రాయదుర్గంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ఈ నెల 17వతేదీ సోమవారం రాయదుర్గంలో ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గానికి సంబంధించి రాయదుర్గం పట్టణంలోని ఏపిడి డ్వామా కార్యాలయంలో సోమవారం ఉదయం 9 నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ఈ కార్యక్రమం నిర్వహించడం లేదని ఆయన తెలిపారు.

06ATP27_06ATP27.qxd 15-02-2025 PM 10:54 Page 1



# స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ వికాస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

### గ్రామపంచాయతీ సర్పంచ్ వాగేష్



స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ వికాస్ కార్యక్రమం దృశ్యం

**అమరాపురం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురం నందు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ వికాస్ కార్యక్రమం పై శనివారం అమరాపురం సర్పంచ్ వాగేష్ గ్రామ కార్యదర్శి సుధాకర్ ధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, అంగన్వాడి కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా మానవహారంగా ఏర్పడి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ప్రజల్లో విస్తృతంగా ఆరోగ్యం పై మరియు పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సర్పంచ్ మరియు గ్రామ కార్యదర్శి కోరారు. ముఖ్యంగా గ్రామపంచాయతీలోనూ 250 మంది కి ఒక గ్రీన్ అంబాసిడర్ ను నియమించినట్లు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణంకోసం ప్రతిఒక్కరూ శ్రమించాలన్నారు. ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు తడి పొడి బుట్టలను సద్వినియోగం చేసుకొని ఎస్ డబ్ల్యూ పిసి సెంటర్ సేవలను వినియోగించుకోవాలన్నారు. అనంతరం సర్పంచ్ మరియు గ్రామ కార్యదర్శి చెత్త నుండి సంపద సంపద కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘు, ఎంపీటీసీ ధనుంజయ, సచివాలయ సర్వేయర్లు నాగార్జున, మంజునాథ్ మరియు సచివాలయ సిబ్బంది పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను పరిశుభ్రతకు మారుపేరుగా తీర్చిదిద్దుదాం

**బత్తలపల్లి,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో తదితరులు

ప్రజల భాగస్వామ్యంతో పరిసరాలను పరి శుభ్రం చేసి స్వచ్ఛ తకు మారుపేరుగా గ్రామాలను నిలప వచ్చని ఎంపీడీఓ నరసింహనాయుడు పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని,పర్యా వరణాన్ని కాపాడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా దీర్ఘకాలంగా పేరుకుపోయిన చెత్తను తొలగించి డంపింగ్ యార్డులకు తరలించాలన్నారు.చెత్త కాగితాలు,వ్యర్థ పదార్థాలు, ప్లాస్టిక్ కాగితలను సంపూర్తిగా తొలగించాలన్నారు.ప్రతి కార్యాలయంలో నూ,ప్రతి ఇంటి పరిసరాలలోనూ స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో ప్రత్యేకంగా చేపడుతూనే దైనందిన రోజువారీ క్లీనింగ్ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి కూడలిలో మానవహారంగా ఏర్పడి పరిసరాల పరిశుభ్రత పై నినాదాలు చేశారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో తో పాటు కార్యాలయ సిబ్బంది చీపుర్లు పట్టి చెత్తను తొలగించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి శ్రీనివాసులు,ఈఓఆర్డి క్రిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యం... లక్ష్యం కోసం పని చేద్దాం

### ఐసీడీఎస్ సూపర్ వైజర్ రజిత కొండసాని

**గోరంట్ల, ఫిబ్రవరి 15: ప్రభాతవార్త**



కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రజారోగ్యం పదిలంగా ఉంటుందని ఐసీడీఎస్ గోరంట్ల మండల సూపర్ వైజర్ రజిత కొండసాని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు మూడో శనివారం గోరంట్ల మండలం మందలపల్లి, కరావులపల్లి తండాలో నిర్వహించిన స్వర్ణఆంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రతిజ్ఞ చేయించారు. పల్లెలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతిఒక్కరూ ముందుకురావాలని ఆమెపిలుపునిచ్చారు.ఇదొక ఉద్యమంలా సాగాలని ఆమెకోరారు. అన్నివర్గాల ప్రజలు, అధికారులు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.వ్యక్తిగత శుభ్రతకు ఎంత ప్రాధాన్యం ఇస్తామో, మన ఇళ్లు, కార్యాలయాలు, వీధులు, ఊర్లలోనూ పరిసరాల పరిశుభ్రతకు అంతే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జైపాల్ రెడ్డి, మహిళా పోలీస్ సౌందర్యబాయి, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ రఘునాథ నాయక్, ఏ.ఎం.ఎం రుక్మిణి, ఉపాధ్యాయుడు జయా నాయక్, కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మరియు టీచర్లకు సత్కారం

### విద్యార్థులకు ప్రశంస పత్రాలు బహుమతులు ప్రధానం టీచర్లకు ప్రశంసా పత్రం జ్ఞాపికలు అందజేత

**కొత్తచెరువు ఫిబ్రవరి 15 ప్రభాతవార్త.**



ప్రతిభ విద్యార్థులను అభినందించి సన్మానిస్తున్న డీఈవో జి కృష్ణప్ప దృశ్యం

రాష్ట్రస్థాయి ఈఈఎంటి పోటీలలో ప్రతిభ కనబరిచిన ధర్మవరం బి ఎస్ ఆర్ మునిసిపల్ ఉన్నతపాఠశాల విద్యార్థులు 8వ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఓబులేసు మరియు 7వ తరగతి లో ప్రథమ స్థానంలో నిలిచిన లలితేశ్ లను జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ. కృష్ణప్ప గారు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన పరీక్షలలో పాల్గొనేటట్లు తర్ఫీదు అందించిన తీళిళి మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ. రాంప్రసాద్‌గారిని అభినందించారు. రెండు తెలుగురాష్ట్రాలకు కలిపి నిర్వహించిన సావిత్రి బాయి పూలే మహిళా ఉపాధ్యాయ దినోత్సవం లో స్మార్ట్ హెల్మెట్‌ను రూపొందించిన మడకశిర మండలం రేకుల కుంట ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయిని శ్రీమతి. విజయ భార్గవి గారిని కూడా ఈసందర్భంగా సన్మానించి అభినందనలు తెలిపారు. విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు జ్ఞాపిక, ప్రశంసా పత్రం, శాలువాతో సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బోధనతో పాటు వివిధ రకాలైన రాష్ట్ర, జాతీయస్థాయి పోటీపరీక్షలలో పాల్గొనేటట్లు చొరవచూపిస్తున్న ఉపాధ్యాయులకు జిల్లా సైన్స్ అధికారి తనూజ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాలి

### స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ వికాస్ కార్యక్రమలో ఎంపీడీవో శంకరప్ప



స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ వికాస్ కార్యక్రమాలో ర్యాలీగా వెళుతున్న దృశ్యం

**చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి, 15( ప్రభాతవార్త**

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు శ్రమించాలని, ఎంపీడీవో శంకరప్ప పేర్కొన్నారు,, మండల కేంద్రమైన, చెన్నేకొత్తపల్లి, యందు, శనివారం,స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ వికాస్ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా స్థానిక అధికారులు, పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు, ఎంపీడీవో కార్యాలయం నుండి, ప్ల కార్డ్స్ చేతబట్టి,ర్యాలీ గా బస్టాండ్ ఆవరణ ము వరకు వెళ్లి అక్కడ మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ప్రజలు ఆరోగ్యంపై జాగ్రత్తగాఉండాలని, అలాగే పరిశుభ్రతపై అవగాహన, కల్పించారు, ముఖ్యంగా గ్రామపంచాయతీలోని, ప్రజలు గ్రీన్ అంబాసిడర్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు తడిపొడి బుట్టలను సద్వినియోగం చేసుకొని ఎస్‌డబ్ల్యూ పిసి సెంటర్ సేవలను వినియోగించుకోవాల న్నారు,అనంతరం,చెత్త,తో సంపద కేంద్రాన్ని సందర్శించారు. ఈకార్యక్రమంలో, ఎంపీడీవో శంకరప్ప, ఈఓఆర్‌డి, అశోక్, గ్రామ కార్యదర్శి, నారాయణస్వామి, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు విద్యార్థులు, పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.

# తాడిమర్రిలో స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు



స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

**తాడిమర్రి ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)**

మండల కేంద్రంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి డ్వామా పీడీ విజయ్ ప్రసాద్ ఏపీ డి వెంకటాచలపతి ఎంపీడీవో వెంకట రంగారావు ఈఓఆర్‌డి విజయ శేఖర్ నాయుడులు హాజరై భూమి పూజ నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన ప్రతి ఇంటిదగ్గర ఇంకుడు గుంత ( సోక్ పిట్ ) నిర్మించుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఇంకుడు గుంత నిర్మించుకోవడం వల్ల ఎక్కడ నీరు అక్కడే భూమిలోకి ఇంకిపోవడం వలన అనారోగ్యం బారినపడకుండా ఉంటారని మరియు మురికి నీరు రోడ్లమీదకు రాకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించడం జరిగినది . ఈ కార్యక్రమంలో ఏపీఓ సంజీవరెడ్డి, ఈసీ అశోక్ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రిజ్వానా బేగంతో పాటు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# చెన్నకేశవ స్వామి ఆశీస్సులతో ఏపి సమగ్రాభివృద్ధి వైపు పరుగులు

**బుక్కపట్నం, ఫిబ్రవరి15 ప్రభావవార్త**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోనే మన రాష్ట్రం స్వర్ణాంధ్ర సాధ్యమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్క పట్నం మండలం చంద్రాయణపల్లి కొండపై వెలసిన చెన్నకేశవ స్వామి తడకోత్సవ మహోత్సవ కార్యక్రమానికి శనివారం మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై స్వామి వారికి మొక్కు తీర్చుకున్నారు. అంతకు ముందు ఆలయ పూజరులు మాజీమంత్రి, ఎమ్మెల్యేకి ఉరుములు కొడుతూ అపూర్వ స్వాగతం పలికారు. ఆలయ అర్చకులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, చెన్నకేశవ స్వామి ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ లో ప్రగతి వెలుగులు నింపాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లిరెడ్డి, టీడీపీ నాయకులు గంగాధర్ , కేశవ ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిజ్ఞ చేస్తున్నాం..స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వామ్యం అవుతాం

### - ఎస్ఏపిఎస్ జూనియర్, ఏఎన్‌కె డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు

**గోరంట్ల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



స్వచ్ఛత కార్యక్రమంలో విద్యార్థులు

స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎంప్లాయబిలిటీ స్కిల్ సెంటర్ అయిన ఏఎన్‌కె డిగ్రీ కళాశాల, ఎస్‌ఏపిస్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో ముందుగా విద్యార్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ అధ్యక్షతన స్కిల్ డెవలప్‌మెంట్ సిబ్బంది చైతన్య, వైద్య బృందం సిబ్బంది, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ పిఒలు, సిబ్బంది రామాంజినేయులు, జయప్రకాష్, నరసింహప్ప, బాబు, విద్యార్థుల బృందం కలిసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సమావేశంలో ఏఎన్‌కె డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెంపుల లక్ష్మినారాయణ, ఎస్‌ఏపిఎస్ ఎయిడెడ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యనారాయణ, అధ్యాపకులు మాట్లాడుతూ పర్యావరణ పరిశుభ్రత గురించి, విద్యార్థులకు, సమాజం, ప్రజలు, ప్రకృతి పర్యావరణం, వ్యర్థాల పునరుత్పాదక శక్తి, పట్టనీకరణ, అడవులు, చెట్ల పెంపకం తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం జరిగిన క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు అందరూ పాల్గొని కళాశాల ఆవరణలో వున్న చెత్తను తొలగించి చెట్లకు పాదులు చేసి నీరు కూడా పట్టడం జరిగింది. ఈ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించాలని ప్రిన్సిపాల్ విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు.




కళాశాల ఆధ్వర్యంలో ర్యాలీ

# వైసిపికి షాక్ ఇచ్చిన ఆగళి మండల వైసీపీ నాయకులు

### - ఎంపీపీతో పాటు 200 కుటుంబాలు వైసిపినీవీడి టీడీపీలోకి చేరిక
### - ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు గుండుమల సమక్షంలో భారీగా చేరికలు
### - ముందే చెప్పిన వార్త



**అగళి,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

ఆగళి మండలం MPP రేణుక కామరాజు, వైస్ ఎంపీపీ హేమంత రాజు వైసీపీ పార్టీకి రాజీనామా చేసి మడకశిర ఎమ్మెల్యే టీటీడీ బోర్డు సభ్యులు ఎమ్మెస్ రాజు గారు మరియు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గార్ల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మడకశిర పట్టణం లో ఆగళిమండల ఎంపీపీ రేణుక కామరాజు వైస్ ఎంపీపీ హేమంత్ రాజుఎంపీటీసీలు నాగరాజు ,సురేష్, సీనియర్ నాయకులు గోవిందప్ప, వీరితోపాటు 200 కుటుంబాలకు పసుపు కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఎమ్మెల్యే గారు మాజీ ఎమ్మెల్సీ గారు సాదరంగా ఆహ్వానించడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆంధ్ర ప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న విషయం తెలుసుకొని మడకశిర నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు గారు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గార్లు కృష్ణార్జునలుగా కలిసి అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్న చతురతను చూసి అవినీతి వైసీపీ పార్టీలో ఉండలేక కూటమి ప్రభుత్వంలో ఆగళి మండలం అభివృద్ధి జరుగుతుందని ఆలోచించి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, త్రిగిది సభ్యులు ఉమేష్, గురుమూర్తి స్వామి, కన్వీనర్లు కుమార్ స్వామి, లక్ష్మీనారాయణ, మద్దన కుంటప్ప, గణేష్, మాజీ సింగల్ విండో శ్రీనివాస్,రామనపల్లి సీనియర్ నాయకులు శీజు చలపతి,మాజీ ఎంపీపీ నరసింహప్ప బసవరాజు, సర్పంచ్ నరసింహమూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, నాగరాజు, నరేష్ కన్నా, ప్రధాన కార్యదర్శి రంగే గౌడ్, రీవి పల్లి సురేష్ , శివప్ప, షౌకత్ ,మంజు చరణ్, నాయకులు పాల్గొన్నారు

# జాతీయస్థాయి సాంకేతిక సదస్సులో గేట్స్ విద్యార్థుల ప్రతిభ

**గుత్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

నంద్యాలలోని ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్, మెకానికల్ విభాగం వారు "ప్రవాహ 2కె25", "సంకల్ప్ 2కె25" అనే జాతీయస్థాయి సాంకేతిక సదస్సులను నిర్వహించారు. ఇందులో దేశవ్యాప్తంగా దాదాపు 30 కళాశాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు ప్రాజెక్ట్ ఎక్స్పో, పోస్టర్, పేపర్ ప్రజెంటేషన్‌లలో తమ ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ బహుమతులు కైవశం చేసుకున్నారు. అలాగే ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు ప్రాజెక్ట్ ఎక్స్పోలో ప్రథమ, ద్వితీయ బహుమతులు కైశవం చేసుకున్నారు. ఈ సందర్భంగా గేట్స్ కరస్పాండెంట్ వికె పద్మావతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థుల ప్రయత్నాలు వారి నిబద్ధత, మా అధ్యాపకుల కృషి ఈ విజయానికి దోహదపడ్డాయన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాలలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎండి రఘునాథరెడ్డి, డైరెక్టర్ శ్రీవాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఏఒ ఇంతియాజ్‌బాష, కో ఆర్డినేటర్లు విద్యార్థులను అభినందించారు.

# హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు



హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ శివనంద

**అగళి ఫిబ్రవరి 15 ప్రభాత వార్త**

మండల కేంద్రమైన అగళి బీసీ బాలుర వసతి గృహ విద్యార్థులకు డాక్టర్ శివనంద, డాక్టర్ గాయత్రి వసతి గృహానికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు దగ్గు జలుబు చర్మ వ్యాధులు జ్వరం లాంటి రోగాలు ఉన్న విద్యార్థులకు మందులు పంపిణి చేశారు వీరి వెంట వార్డన్ బాష ఉన్నారు.

# చాబాల గ్రామంలో మురుగునీటి కాలువ పనులు ప్రారంభం

### -జెడ్పీ నిధులు 8 లక్షల రూపాయలతో ఏర్పాటవుతున్న కాలువ



చాబాల గ్రామంలో మురుగునీటి కాలువ పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో సిమెంటు రోడ్డుకు ఇరువైపులా మురుగునీటి కాలువ నిర్మాణానికి గ్రామ మాజీ సర్పంచ్ సి.ఎర్రిస్వామి శనివారం ఉదయం భూమిపూజచేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో గ్రామంలో జెడ్పీ నిధులు 8 లక్షల రూపాయల వ్యయంతో మురుగునీటి కాలువ పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఈ మురుగునీటి కాలువ గ్రామంలోని మారెమ్మ గుడి వద్ద నుండి హోతూరు రోడ్డు వరకు, సాకే కర్రెప్ప ఇంటి వద్ద నుండి హోతూరు రోడ్డు వరకు ఏర్పాటు కానుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పంపాపతి, కమాటం శ్రీనివాసులు, ఎన్.మహేష్, మూర్తి, రాంబాబు, దాసరి నాగరాజు, దాసరి నారాయణ, అంగడి తిప్పయ్య, జంగ్లప్ప, ఎం.జె.ముండ్ల చంద్రశేఖర్, సోమశేఖర్, ఎల్లప్ప, సాకే నరసింహులు, రుద్ర ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రమోద్, కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఉత్సవాల నిర్వహణలో అందరి సహకారం అభినందనీయం

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, ఎంపి అంబికా లక్ష్మినారాయణ



కమీషనర్ అవార్డును అందుకుంటున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



మహాభోగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని సేవాఘడ్‌లో గత మూడు రోజులుగా జరుగుతున్న సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు, మాత జగదాంబ 9వ వార్షికోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించడానికి వివిధ శాఖల అధికారులు సంయుక్తంగా కృషి చేయడం అభిందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ పేర్కొన్నారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా శనివారం సేవాలాల్, జగదాంబమాతలకు అభిషేకాలు ప్రత్యేక పూజలుగావించారు. ఈ సందర్భంగా మహాభోగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం తోలారం గుర్రంపై స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. తదుపరి ఇరుముడి భక్తాదులకై ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం జరిగిన సభలో కలెక్టర్, ఎంపిలు మాట్లాడుతూ బంజారాల ఆరాధ్యదైవం మన జిల్లాలో వుండడం మన అదృష్టమన్నారు. ప్రభుత్వం ఈ ఉత్సవాలను గుర్తించి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో సేవాఘడ్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం పారిశుద్ధ్య నిర్వహణలో గుత్తి మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియాను ప్రత్యేకంగా అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు కేశవనాయక్, గిరిజనాభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్ రమేష్‌నాయక్, రామనాయక్, బాలునాయక్, తహశీల్దార్ ఓబులేసు, సిఎస్‌డిటి సూర్యనారాయణ, ఎంపిడిఒ ప్రభాకర్‌నాయక్, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సురేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష్మినరసింహుని పల్లకీ ఉత్సవం

**ఉరవకొండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



శ్రీవారి పల్లకీ ఉత్సవం జరుగుతున్న దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం మాఘ మాస తదియ శనివారం సాయంత్రం లక్ష్మి నరసింహుని పల్లకి ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు పర్యవేక్షణలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి గా ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఏటి గంగమ్మ తల్లి తిరునాళ్ళు

### -పుణ్య స్నానాలు ఆచరించేందుకు వేల సంఖ్యలో తరలిరానున్న భక్తజనం



పెన్నహోబిళం వంతెన కింద వెలసిన ఏటి గంగమ్మ తల్లి మూలవిరాట్

**ఉరవకొండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం గ్రామ సమీపంలోగల పెన్నానదీ పరివాహక ప్రాంతం వంతెన కిందివైపున వెలసిన ఏటి గంగమ్మతల్లి తిరునాళ్ళు స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం మాఘమాసం బహుళ పాడ్యమి నేడు (ఆదివారం) జరుగనుంది. ప్రతి ఏడాది మాఘమాసం 3వ ఆదివారం అమ్మవారి జాతర నిర్వహించడం అనవాయితీగా వస్తుండగా పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయం ఆధ్వర్యంలో ఏటి గంగమ్మతల్లి ఆలయ కార్యనిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉరవకొండ చుట్టుప్రక్కల మండలాల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా వేలాది ఈ ఉత్సవంలో పాల్గొని పెన్నానదీ పరివాహక ప్రాంతంలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అంతే కాకుండా ఇక్కడే గొర్రెలు, మేకలు, కోళ్ళు బలి ఇచ్చి వంటలు వండుకొని ఆరగించడం పరిపాటి. పెద్దఎత్తున భక్తులు తరలివస్తుండటంతో గట్టి బందోబస్తు ఏర్పాటుకు పోలీసులు చర్యలు తీసుకున్నారు. భక్తులు రోడ్డు నిబంధనలు పాటిస్తూ వచ్చి ఉత్సవంలో పాల్గొని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని పెన్నహోబిళం ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు కోరారు. కాగా హెచ్ఎల్‌సీకు నీటి ప్రవాహనం ఆగిపోవడంతో పెన్నానదీ పరివాహక పాత్రంలో నీరు తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది.

# విలీన సభను విజయవంతం చేయండి

**గుంతకల్లు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



గోడపత్రికలు విడుదల చేస్తున్న దృశ్యం

ఈ నెల 23వతేదీన విజయవాడలో తలపెట్టిన సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ రెండు పార్టీల విలీన సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి సురేష్ పిలుపునిచ్చారు. ఫాసిస్టు పరిపాలను వ్యతిరేకించే భక్తుల మధ్య విశాల ఐక్యత అంశంగా దేశంలో విప్లవ ఉద్యమం పురోగమనం కోసం విప్లవ సంస్థల మధ్య ఐక్యతే ఈ రెండు పార్టీల కలయిక అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథరెడ్డి, జిలాన్, సత్తార్, రామాంజనేయులు, షెక్షావలి, బాష, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి ప్రయాణం ఎంతో సురక్షితం
### -జిల్లా ఎస్‌పి వి.రత్న




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లాఎస్‌పి వి.రత్న

పుట్టపర్తి (కల్చరల్), ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

ఆర్టీసీ ప్రయాణం సురక్షితం శుభప్రద ప్రయాణంతో పాటు మహిళలకు ఎంతో భద్రత అని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ శ్రీమతి వి .రత్న ఐపీఎస్ గారు తెలిపారు. శనివారం సత్య సాయి జిల్లా ప్రజా రవాణ అధికారి మధుసూదన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా పుట్టపర్తి డిపో గారేజ్ నందు జిల్లా లోని డిపో మేనేజర్లు ట్రాఫిక్, గ్యారేజ్, పర్సనల్, అకౌంట్స్ సూపర్వైజర్లుమరియు యూనియన్ అసోసియేషన్ సభ్యులతో రోడ్డు భద్రతా వారత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వి. రత్న, వి.వి. కరుణ సాగర్ రెడ్డి జిల్లా రవాణా అధికారి, మరియు విశ్వనాథ్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీలు ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు.గత నెల రోజుల నుండి జిల్లాలో పోలీస్ శాఖ మరియు రవాణా శాఖ ఇతర అధికారులతో రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకొని అవగాహన కార్యక్రమంలో చేపట్టడం జరిగిందన్నారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు డ్రైవర్లు నియమ నిబంధనలు నియమాలు పాటించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ తెలియజేశారు. జిల్లా ప్రజా రవాణా అధికారి మధు సుధన్ ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా లోని డిపో లోని డ్రైవర్లకు రహదారి నియమాలను పాటిస్తూ అప్రమత్తముగా డ్రైవింగు చేయడము వలన ప్రమాదాలు జరగవని, డ్రైవర్లు ఎదుటి వాహనముల పట్ల జాగ్రత్తలు తీసుకుని, రక్షణాత్మక డ్రైవింగు పద్ధతులతో బస్సులు నడిపితే ప్రమాదాలు జరగవన్నారు. ఎన్.ఎన్ కరుణ సాగర్ రెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లకు శుభాభివందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో జి.బి.విశ్వనాథ్ మాట్లాడుతూ డ్రైవర్లు రహదారి భద్రతా నియమలైన 21 సూత్రాలు పాటించాలని, బ్లడ్ డొనేషన్ కార్యక్రమం లో రక్త దానం చేసిన సిబ్బందిని ప్రశంసించారు. అనంతరం జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన డ్రైవర్లకు శాలువా, మోమెంటో, అప్రిషియేషన్ లెటర్ మరియు నగదు బహుమతి చెక్ రూపం లో అందచేశారు. ఈ కార్యక్రమం లో డిపో మేనేజర్లు, డిపో సిబ్బంది మరియు డిపి. టి వో ఆఫీస్ మరియు గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేటిఎస్ డిగ్రీ కళాశాలలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:



కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణ సమీపం లోని కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. రఘురామ మూర్తి విద్యార్థిని ఉద్దేశించి మాట్లాడుతూ మనం గత నెల ప్రారంభించిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కొనసాగింపుగా ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని, ఉన్నత విద్యాశాఖ ఆదేశించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను చేయాల్సి ఉందని, మన కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మన గ్రామాల్లో ఇంటి పరిసరాల్లో పరిశుభ్రతను పాటించాలని అప్పుడే ఆరోగ్యాంధ్రప్రదేశ్ని సృష్టించగలమని అన్నారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞని చేశారు. కళాశాలలో చెత్తాచెదారాన్ని, వ్యక్తపదార్థాలన్నింటిని తొలగించడమే కాకుండా కొత్త మొక్కలను నాటారు. అలాగే ర్యాలీ నిర్వహిస్తూ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్- ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ అడుగు ముందుకు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ వైపు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, అధ్యాపకులు డా.లక్ష్మీనారాయణ, బాబు, జిసివి ప్రసాద్, దేవదాస్, ఉమర్, షరీఫ్, విజయ్‌కుమార్, చంద్రశేఖర్, పాండురంగ, వినోద్, మల్లికార్జున, లీలావతి, స్వచ్ఛ ఆంధ్ర కోఆర్డినేటర్ డి.నారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసరున్న కోదండరాములు, దొడ నాగప్ప, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చీపురు పట్టి శుభ్రం చేసిన అధికారులు

డి.హిరేహాళ్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:



పరిశుభ్రతకు చీపురు పట్టిన ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి

ఆయా శాఖలకు చెందిన అధికారులు చీపురు చేతబట్టి స్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛ దివస్లో భాగంగా శుభ్రత పరిశుభ్రతకు శ్రీకారం చుట్టారు. శనివారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి, ఏఎస్ఐ రామ్మోహన్ సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో శుభ్రం చేశారు. మండల ప్రజా పరిషత్, రెవెన్యూ కార్యాలయాల ఆవరణలో డిల్‌డిఓ నాగేశ్వర్ ఆధ్వర్యంలో ఎంపీడీవో దాస్ నాయక్, తహసీల్దార్ మునివేలు, ఈవో ఆర్ డి యోగానంద, మండల సర్వేయర్ రవితేజ, కార్యదర్శి రమణ లతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో శుభ్రపరిచారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శుభ్రత పరిశుభ్రత ను పాటించారు.

## స్వచ్ఛ రాయదుర్గం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలి.. ఛైర్‌పర్సన్ పోరాళ్ల శిల్ప

రాయదుర్గం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని స్వచ్ఛ రాయదుర్గం కోసం పాటుపడాలని రాయదుర్గం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోరాళ్ల శిల్ప పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మూడో వార్డులో వార్డు కౌన్సిలర్ ప్రశాంతితో కలిసి ఛైర్‌పర్సన్ శిల్ప, కమీషనర్ దివాకర్‌రెడ్డి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు తమ ఇంటి పరిసరాలను శుభ్రం చేసి చెత్తను వేరువేరుగా వేయాలని, మీతో పాటు పదిమందికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై తమవంతు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు రాజు, తెదేపా నాయకులు గాజుల వెంకటేశులు, పోరాళ్ల పురుషోత్తం, మున్సిపల్, సచివాలయాల సిబ్బంది, ప్రజా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## నవధాన్యాల సాగు భూమి తల్లికి బాగు..!

మడకశిర టౌన్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



25 రకాల జీవవైవిధ్య గుళికలను తయారు చేసిన ప్రకృతి వ్యవసాయ గ్రామాల ప్రతినిధులు

నవధాన్యాలు సాగు చేయడం ద్వారా నేల సారవంతమవుతుందని డివిజన్ ఇంచార్జ్ రమేష్ యూనిట్ ఇంచార్జ్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తెలిపారు, శనివారం మండల పరిధిలోని ఆర్,అనంతపురం, బుళ్ళ సముద్రం, గ్రామాలలో రైతులు గంగరత్నమ్మ,అశ్విని, దాసప్పల పొలాలలో వర్షాధార బిదు భూమిలో కంది, అలసంద, సజ్జ, అనుములు, ఆముదాలు వీటితోపాటు 25 రకాల జీవవైవిధ్య పంటలు విత్తనగుళికలు తయారుచేసి భూమిలో వేయడం జరిగిందన్నారు. దీనివల్ల భూమి సారవంతం అయ్యి ఖరీఫ్ లో పెట్టుకొని పంటలకు మంచి దిగుబడి వస్తుందన్నారు. మడకశిర డివిజన్లో ఐదు మండలాలలో కూడా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ తహసిల్దార్‌ను నియమించండి
### వైయస్సార్ సిపి మండల కన్వీనర్ డిమాండ్

అమరాపురం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్

అమరాపురం మండలానికి రెగ్యులర్ తహసీల్దారును నియమించి ప్రజల రెవిన్యూ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని అమరాపురం మండల వైయస్సార్సీపి కన్వీనర్ త్రిలోక్నాథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలో ప్రజలకు అందుబాటులో రెవిన్యూ సౌకర్యాలు లేక ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నట్లు ఆయన తెలిపారు. మండల రైతులు,విద్యార్థులు రెవిన్యూ కార్యాలయంలో అధికారులు లేక ప్రతినిత్యం కార్యాలయం వద్దకు వచ్చి వెనుతిరిగే పరిస్థితి నెలకొన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఫ్రీ హోల్డ్ పేరిట ఉన్న క్రింది స్థాయి అధికారులు సిబ్బంది కూడా డివిజన్, జిల్లా కేంద్రానికి తరలి వెళ్లడం ద్వారా ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్న కూడా రెగ్యులర్ అధికారులు లేని కారణంగా ఇంచార్జ్ పాలన కొనసాగుతున్నట్లు తక్షణం ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తహసిల్దార్ కార్యాలయంలో రెగ్యులర్ తహసిల్దార్ తో పాటు ఖాళీగా ఉన్నపోస్టులను భర్తీ చేసి ప్రజలకు అందుబాటులో రెవెన్యూ సేవలను తీసుకురావాలని ఆయన కోరారు.మండలంలో రెగ్యులర్ తహసిల్దార్ లేనందున విద్యార్థులు రైతులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే నియమకాలు చేపట్టకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధికారులను నియమించే వరకు పోరాటం చేస్తామన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం

బ్రహ్మ సముద్రం.ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధి లోని సంతే కొండా పురం గ్రామం నందు సర్పంచ్ మల్లెల వనిత ఆధ్వర్యంలో. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛదివాస్ కార్యక్రమం నిర్వహించ జరిగింది. ఈ కార్యక్రమంలోభాగంగార్యాలినిర్వహించి గ్రామం నందు పరిసరాలనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియ చేశారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్‌వనిత పంచయతి.కార్యదర్శి.ఉపాధ్యాయులు.సచివాలయం సిబ్బంది క్లస్టర్ ఇంచార్జ్ అంకె ఓబులేసుగ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వరాలయాన్ని సందర్శించిన డాన్స్ మాస్టర్ రఘు

అమరాపురం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



సిద్దేశ్వరాలయంలో రఘు మాస్టర్

మండల పరిధిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి సిద్దేశ్వర స్వామి దేవాలయాన్ని ప్రముఖ డాన్స్ మాస్టర్ రఘు శనివారం సందర్శించి విశేష పూజలు నిర్వహించారు. ముఖ్యంగా హేమావతి గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు కృషి చేయడానికి సంకల్పించడంతో పాటు ముఖ్యంగా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో సిద్దేశ్వర స్వామి యొక్క విశిష్టతను పాటల రూపంలో మరియు చరిత్రను తెలియజేయాలని సంకల్పంతో వారి కృషి ద్వారా డాన్స్ మాస్టర్ రఘు మాస్టర్ దేవాలయాన్ని సందర్శించి ఆలయం యొక్క విశిష్టతను పూర్వకాలంలో 6,7వశతాబ్దం నందు పరిపాలించిన రాజుల యొక్క చరిత్రను తెలుసుకోవడంతోపాటు దేవాలయంలో మానవ రూపంలో ఉన్న శివుని ప్రతిరూపాలను ఆలయ అర్చకులు స్థానిక నాయకులు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కుమార్ స్వామి, గొల్లమారనపల్లి రామచంద్రప్ప ,దేవాలయ కమిటీ ఛైర్మన్ కరేగౌడ్, ఎంపీటీసీ ఓంకార్ స్వామి,గ్రామ కార్యదర్శి నరేష్ బాబు, మాజీ ఎంపిటిసి శివకుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణమూర్తి ,మాలింగప్ప ,తిప్పజ్జ,తిమ్మన్న, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి..!

మడకశిర టౌన్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



సేంద్రీయ వ్యవసాయం ఉత్పత్తులను ప్రోత్సహించాలని ఎంఎంటిఎల్ ప్రతినిధి రమేష్, ఎన్ ఎఫ్ ఐ, కీర్తనలు తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఆమీదాల గొంది గ్రామంలో ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం సూర్యమండలి మోడల్ రైతు పొలంలో నిర్వహించారు .ఈ సందర్భంగా ఎం ఎం టి ఎల్ ప్రతినిధి రమేష్, కమ్యూనికేషన్ టీమ్ కీర్తనలు మాట్లాడుతూ రైతు పొలంలో సెంద్రీయ వ్యవసాయని ప్రోత్సహించడానికి రూపొందించిన సూర్యమండలి మోడల్ అనేది బహుళ పంటలఖీ బహుళ స్థాయి సాగు విధానం భూ సారాన్ని మెరుగుపరచడం నీటి వినియోగాన్ని తగ్గించడం స్థలాన్ని సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో అధిక లాభాలను అందించే వ్యవసాయ పద్ధతి వ్యవసాయ పద్ధతి ద్వారా పోషక తోటలు, న్యూట్రిక్ గార్డెన్స్, ఏర్పాటు చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని పోషకాహార భద్రతను మెరుగుపరిచే విధంగా ముందడుగు వేశామన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగించకుండా సహజ సిద్ధంగా పండించే పంటలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులను అధికారులు, ప్రజలు ప్రోత్సహించాలన్నారు. మరింత ఆరోగ్యంగా ఉండాలంటే సేంద్రీయ ఉత్పత్తులను వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ మంజునాథ్ ఖి న్యూట్రిషన్ జ్యోతి, ఐసిఆర్‌పిఎస్ సభ్యులు, కమ్యూనికేషన్ టీమ్, కీర్తన, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్
### - కలెక్టరేట్‌ను పరిశుభ్రంగా ఉంచాలి
### - జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



కలెక్టరేట్‌లో శుభ్రం చేస్తున్న అధికారులు

అనంతపురం కలెక్టరేట్‌లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహణలో భాగంగా శనివారం కలెక్టరేట్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో జాయింట్ కలెక్టరేట్ శివ్‌నారాయణ్‌శర్మ చీపురు పట్టి శుభ్రం చేశారు. కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగుల చేత స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞను జాయింట్ కలెక్టర్ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్‌లో భాగంగా కలెక్టరేట్‌ను శుభ్రం చేస్తున్నామన్నారు. కలెక్టరేట్ కార్యాలయం ప్రాంతాన్ని పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్లలో తదితర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రతినెలా మూడవశనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు యుగేశ్వరిదేవి, వసంతలత, రియాజుద్దీన్, ఏఒ అలెగ్జాండర్, పిజిఆర్ఎస్ తహశీల్దార్ వాణిశ్రీ, ఎన్నికల విభాగం డిప్యూటి తహశీల్దార్ కనకరాజు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక నిల్వలు సీజ్.... కేసు నమోదు

డి.హిరేహాళ్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:



నిలువ ఉంచిన ఇసుకను సీజ్ చేసిన పోలీసులు

డి.హిరేహాళ్ మండలం ఓబుళాపురం గ్రామ శివారులో అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక నిల్వలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎస్సై అందించిన వివరాల మేరకు అందిన సమాచారం మేరకు శనిఆవరం తమ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ లను పంపి 9 ట్రాక్టర్ల అక్రమ ఇసుక ట్రిప్పుల నిల్వలను సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఇసుకను మండల పరిధిలోని వివిధ ప్రాంతాల వంకలు, వాగులు, నదుల్లో ట్రాక్టర్ల ద్వారా ఓబుళాపురం గ్రామానికి చెందిన బసవరాజు, నాగరాజు లు అక్రమంగా తరలించి నిల్వ ఉంచినట్లు సమాచారం అందడంతో వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించేందుకు కృషి చేయండి

మడకశిర ఫిబ్రవరి 15 ప్రభాతవార్త;



న్యాయవాదులతో మాట్లాడుతున్న జడ్జి

మార్చి నెల 08వ తేది శనివారం స్థానిక కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు మడకశిర జూనియర్ సివిల్ జడ్జి ఆర్.అశోక్‌కుమార్ తెలియజేశారు. శనివారం కోర్టు ఆవరణంలో పోలీసులతో జడ్జి ఆర్.అశోక్‌కుమార్ మాట్లాడుతూ మార్చి 08వతేది జరుగబోవు జాతీయ లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించేందుకు కృషి చేయాలని వారిని కోరారు. కక్షిదారులు మరియు రాజీ పడదగు కేసులు ఉన్నవారు ఈ జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిఐ మరియు అన్ని పోలీస్‌స్టేషన్ల ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఆర్ఎంపిలు ప్రథమ చికిత్సకే పరిమితం కావాలి...వైద్యాధికారులు

డి.హిరేహాళ్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి శ్రవణ్



సమావేశానికి హాజరైన ఆర్ఎంపీలు

ఆర్ఎంపీలు ప్రథమ చికిత్సకి పరిమితం కావాలని వ్యాధి భారిన పడి మీ వద్దకు వచ్చే రోగులకు ప్రథమ చికిత్స అనంతరం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపాలని వైద్యాధికారి శ్రావణ్ కుమార్ ఆర్ఎంపీలకు సూచనిలిచ్చారు. శనివారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన నాగలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జస్వంత్, ఎంపిహెచ్ఈఓ షేక్ అబ్దుల్ ఖాదర్, హెల్త్ సూపర్‌వైజర్ జి.శాంతకుమారి లతో కలిసి మండల పరిధిలోని ఆర్ఎంపీలతో సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో వైద్యాధికారులు మాట్లాడుతూ ఆర్ఎంపీలు రోగులకు యాంటీబయాటిక్, స్టెరాయిడ్, ఇంజక్షన్లు వేయడం, సెలైన్ బాటిల్స్ వేయడం లాంటివి చికిత్సలు చేయరాదని నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వైద్యాధికారులు ఆర్ఎంపీలను హెచ్చరించారు. ముఖ్యంగా వ్యాధుల బారిన పడిన చిన్నారులకు వారి తల్లిదండ్రులు చిక్తిస్త కోసం మీ వద్దకు తీసుకు వచ్చినప్పుడు ప్రథమ చికిత్స చేసి వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు పంపాలని అలా చేయకుండా రెండు మూడు రోజులు వివిధ చికిత్సలు చేసిన అనంతరం ఆసుపత్రులకు పంపితే ప్రయోజనం ఉండదని ఈ వియాలను దృష్టిలో ఉంచుకోవాలని వైద్యులు ఆర్ఎంపీలకు తెలిపారు. గర్భిణీలు చికిత్స కోసం మీ వద్దకు వస్తే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రులకు పంపి సకాలంలో వారికి వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టి తల్లి బిడ్డల సంక్షేమంకు ఆర్ఎంపీలుగా మీ వంతు కృషిచేస్తూ మానవత్యం చాటుకోవాలని వైద్యాధికారులు ఆర్ఎంపీలకు సూచించారు. మందులు (మెడికల్) దుకాణాదారులు అర్హత పొందిన వైద్యాధికారులు ఇచ్చే మందుల ప్రిక్రిప్షన్ కు మాత్రమే మందులు ఇవ్వాలని ఈ నిబంధనలే పాటించని మందుల షాపుల యజమానులపై చట్టపరమైన చర్యలు చేపట్టాల్సి ఉంటుందని వైద్యాధికారులు మెడికల్ షాపు యజమానులను హెచ్చరించారు.

## కుంభమేళాకు ప్రత్యేక రైలు
### నేడు అందుబాటులో టికెట్ బుకింగ్

రాయదుర్గం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

కుంభమేళాకు ప్రత్యేక రైలులో వెళ్లేందుకు రాయదుర్గం ప్రాంతవాసులకు అందుబాటులో ఉందని రైల్వే అధికారి తెలిపారు. ఈ రైలు శివమొగ్గా నుండి వారణాసికి ఫిబ్రవరి 22న రాయదుర్గం మీదుగా వెళుతుందని, ఫిబ్రవరి 25న వారణాసి నుండి శివమొగ్గకు వెళుతుందని కావున రాయదుర్గం వాసులు ఆన్లైన్లో రిజర్వేషన్ చేయించుకునేందుకు అవకాశముందని రైల్వే అధికారులు తెలిపారు.

## రాత్రి వేళ్ళలో బీట్స్ బాగా పెంచండి
### - జిల్లా ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి వి.రత్న

లాంగ్ పెండింగ్ కేసులలో దర్యాప్తును వేగవంతం చేయడంతో రాత్రి వేళల్లో బిట్స్‌ను బాగా పెంచాలని, గ్రామాలలో పల్లె నిద్రలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వి.రత్న సూచించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా డిఎస్పీలు, సీఐలతో జిల్లాలోని ముఖ్యమైన కేసులు గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎస్సీ, ఎస్టీ, ఫోక్సో, మర్డర్, రౌడీ షీటర్ల , పొలిటికల్ కేసుల గురించి జిల్లా ఎస్పీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.సబ్ డివిజన్లో వారిగా కేసులపై సమీక్షించారు. ఇప్పటికే ముద్దాయిలు అరెస్ట్ అయిన కేసులలో త్వరిత గతిన ఛార్జ్ షీట్ దాఖలు చేసి, భాదితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ కేసులు ఈనెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశించారు. మహిళల బాలికల భద్రతపై ప్రత్యేక దృష్టి చూపించి నూతన ప్రణాళికల రూపొందించాలన్నారు. బిట్స్‌ను పెంచి ప్రతిరోజు వాహనాలు తనిఖీలు చేపట్టాలని గ్రామాలను సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని ఎటువంటి తగాదాలు, నేరాలు జరగకుండా చూడాలన్నారు. ప్రతివారం ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై దృష్టి కేంద్రకరించి, గ్యాంబ్లింగ్ మట్కా శిబిరాల పైన,తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ఓపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సబ్ డివిజన్లో రౌడీ షీటర్స్ ఎంతమంది ఉన్నారు వారి యొక్క ప్రవర్తన నడవడికపై దృష్టి సారించాలన్నారు.సీసీ కెమెరాలు ప్రతి ఒక్కరు ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు.లోకాదాలత్ కేసులపై దృష్టి సారించి పరిష్కారమయ్యే కేసులపై దృష్టి పెట్టాలన్నారు. రాత్రి వేళల్లో గస్తీ విధుల్లో అప్రమత్తంగా తిరుగుతూ పాత నేరస్థులను తనిఖీ చేసి నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, డి సి ఆర్ బి సి ఐ శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి ,ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్ , ఐటి కోర్ ఇన్చార్జ్ సుదర్శన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు

## పరిశుభ్రత మనందరి బాధ్యత
### -జిల్లా ఎస్‌పి వి.రత్న

పుట్టపర్తి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



చీపురు పట్టి కార్యాలయం ఆవరణంను శుభ్రం చేస్తున్న జిల్లా ఎస్‌పి వి.రత్న

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా భావించాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి వి.రత్న పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్‌పి వి.రత్న , పోలీస్ అధికారులు, డిపిఓ సిబ్బంది మరియు ఏఆర్ పోలీసులతో కార్యాలయ ఆవరణంను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి స్వయంగా చీపురు పట్టి కార్యాలయ ఆవరణాన్ని శుభ్రపరిచారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విషయం విధితమే.ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉండడంతో పాటు ప్రశాంతమైన ఆహ్లాదకర వాతావరణం నెలకుంటుందన్నారు.ప్రతి మూడో శనివారం అన్ని జిల్లాలో ఉన్న అన్ని సబ్ డివిజన్లోని పోలీస్ స్టేషన్లలో ఈ కార్యక్రమాలు చేపట్టాలని ఎస్‌పి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఎఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు, ఎస్‌బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఏవో సుజాత, డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు, ఆర్ఐ మహేష్ , ఎస్‌బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, ఏఆర్ సిబ్బంది డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మన అందరి లక్ష్యం.. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర
### -ప్రజలకు అవగాహన కల్పించిన ఎంపిడిఓ నరేంద్రకుమార్, గోరంట్ల మండల కూటమి నేతలు




సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి మండల కన్వీనర్

గోరంట్ల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

గోరంట్ల పట్టణంలోని బస్టాండ్ వద్ద మండల ఎంపిడిఓ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గోరంట్ల మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద అధికారులతో పాటు టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్, బిజెపి మండల అధ్యక్షులు



మానవహారం నిర్వహిస్తున్న దృశ్యం

లక్ష్మినారాయణ, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, తదితర నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుభ్రత పరిశుభ్రత కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అనంతరం గోరంట్ల మండల కేంద్రంలో మానవహారం, పట్టణ వీధుల్లో ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పరిశుభ్రత అనేది ప్రతి వ్యక్తి తనవంతుగా ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మేజర్ పంచాయతీ ఈఓ సుబ్రమణ్యం, జూనియర్ అసిస్టెంట్ సంజయ్, నిమ్మల శ్రీధర్, టిడిపి నాయకులు పచ్చ అశోక్, గుమ్మయ్యగారిపల్లి హరి, మల్లాపల్లి వెంకటరెడ్డి, రుషభ, చాంద్‌బాష, అజంతుల్లా, నాగమణి, కావేరి, అగిశం నాగరాజు, రాజారెడ్డి, పసుపులేటి శ్రీనివాసులు, బొట్టు శ్రీనివాసులు, అనిల్‌కుమార్‌యాదవ్, కురుమల జయరాం, కమ్మవారిపల్లి వెంకటేష్, సింగిరెడ్డిపల్లి శ్రీనివాసులు, జనసేన జిల్లా కార్యదర్శి సురేష్, వాల్మీకి సోమశేఖర్, బొబ్బిలి రాము, తిప్పరాసుపల్లి శీనానాయక్, తదితరులు పాల్గొన్నారు.

